



Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక





సోమవారం 19-01-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 223 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్


## త్వరలో బీఆర్ఎస్ ముక్కలవబోతోంది: బీజేపీ స్టేట్ చీఫ్




## ట్రంప్ నేరస్థుడు: ఇరాన్ సుప్రీం




## రాష్ట్రంలో దారుణం.. రూ.22 కోసం హత్య




## బీర్లు తాగి ప్రాణాలు కోల్పోయిన యువకులు




## అగ్రరాజ్యాన్ని వణికిస్తున్న హిమ ప్రళయం.. పలు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ!




## మున్నేరు-పాలేరు లింక్‌కు 162.57 కోట్లు : ఉత్తమ్




## మంత్రులపై వరుస కథనాలు.. మీడియాపై సీఎం రేవంత్ సీరియస్




# ట్రంప్ టారిఫ్‌ల బెదిరింపు.. అమెరికా- యూరప్ వాణిజ్య ఒప్పందానికి బ్రేక్




గ్రీన్‌లాండ్‌ను సొంతం చేసుకోవాలన్న పంతంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు కొత్త చిక్కులు తెచ్చిపెడుతున్నాయి. గ్రీన్‌లాండ్ విషయంలో తమకు సమర్థించని యూరప్ దేశాలపై 10 శాతం సుంకం విధిస్తామని చేసిన ట్రంప్ చేసిన హెచ్చరికల నేపథ్యంలో యూరోపియన్ యూనియన్ కీలక నిర్ణయం తీసుకుంది. గత ఏడాది జూలైలో ప్రకటించిన యూఎస్ ఈయూ వాణిజ్య ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని యూరోపియన్ పీపుల్స్ పార్టీ ఉపాధ్యక్షుడు సిగ్‌ఫ్రిడ్ మురెసాన్ ట్విట్టర్ (ఎక్స్) ద్వారా వెల్లడించారు.

"గత ఏడాది జూలైలో కుదిరిన యూఎస్-ఈయూ వాణిజ్య ఒప్పందాన్ని త్వరలోనే రాటిఫై చేయాల్సి ఉంది. ఈ ఒప్పందం ద్వారా అమెరికా నుంచి ఈయూకు వచ్చే దిగుమతులపై సుంకాలను సున్నాకు తగ్గించే అవకాశం ఉండేది. కానీ తాజా పరిణామాల నేపథ్యంలో ఈ ప్రక్రియను కొంతకాలం వాయిదా వేయాల్సి వస్తుంది" అని సిగ్‌ఫ్రిడ్ మురెసాన్ తెలిపారు. గత ఏడాది అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం ద్వారా లభించే ఏకైక లాభం స్థిరత్వం మాత్రమేనని పేర్కొన్నారు. కానీ ట్రంప్ తాజా ప్రకటనతో ఆ స్థిరత్వం దెబ్బతిన్నదని అన్నారు. అందుకే ఈ వాణిజ్య ఒప్పంద రాటిఫికేషన్‌ను వాయిదా వేయడం సమంజసమని స్పష్టం చేశారు.

# సంక్రాంతి వేళ ఆర్టీసీకి కాసుల పంట.. ఐదు రోజుల్లోనే కోట్ల ఆదాయం!




సంక్రాంతి పండుగ సీజన్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కు భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. ఈ ఏడాది డబుల్ వీకెండ్ రావడంతో నగరాన్ని వదిలేసిన ఉద్యోగస్తులు పెద్ద సంఖ్యలో సొంత ఊళ్లకు పయనమయ్యారు. దీంతో పండుగ సెలవుల నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ తీసుకున్న ముందస్తు చర్యలు ఫలించాయి. ఈ నెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు కేవలం ఐదు రోజుల్లోనే టికెట్ చార్జీల ద్వారా సంస్థకు ఏకంగా రూ. 67.40 కోట్ల ఆదాయం సమకూర్చినట్లు అధికారులు వెల్లడించారు. అంటే సగటున రోజుకు రూ. 13.48 కోట్ల మేర ఆదాయం రావడం విశేషం.

సాధారణ రోజుల్లో పోలిస్తే ఈ స్థాయిలో ఆదాయం పెరగడానికి ప్రధాన కారణం ఆర్టీసీ నడిపిన ప్రత్యేక సర్వీసులు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా సంస్థ మొత్తం 6,431 ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తెచ్చింది. ఈ స్పెషల్ బస్సుల ద్వారానే రోజుకు అదనంగా రూ. 2.70 కోట్ల చొప్పున ఆదాయం లభించింది. పెరిగిన టికెట్ ధరలతో పాటు, ప్రైవేటు వాహనాల కంటే ఆర్టీసీ బస్సులకే ప్రయాణికులు మొగ్గు చూపడం సంస్థకు కలిసొచ్చింది.

# ఉచితంగా రూ. 5,000 గిఫ్ట్ అని నమ్మారో అంతే సంగతులు

## సీపీ సజ్జనార్ ఘాటు హెచ్చరిక

సంక్రాంతి, గణతంత్ర దినోత్సవం వంటి పండుగలు, వేడుకల సమయంలో ప్రజల ఆనందాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారని నగర సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ప్రస్తుతం వాట్సాప్‌లో "PhonePe రిపబ్లిక్ డే మెగా గిఫ్ట్" లేదా "సంక్రాంతి కానుక" పేరుతో కొన్ని ప్రమాదకరమైన లింకులు విపరీతంగా షేర్ అవుతున్నాయని ఆయన ఎక్స్ వేదికగా అలర్ట్ జారీ చేశారు. "మొదట నమ్మలేదు కానీ నాకు నిజంగానే రూ. 5,000 వచ్చింది. మీరు కూడా ట్రై చేయండి" అంటూ నమ్మశక్యంగా ఉండే సందేశాలతో నేరగాళ్లు అమాయకులను బుట్టలో వేస్తున్నారని, ఇది కేవలం ప్రజలను వంచించడానికి వాడే ఒక సైకలాజికల్ ట్రిక్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు.

ముఖ్యంగా వాట్సాప్ సందేశాల చివరన ఉండే లింకుల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని సజ్జనార్ సూచించారు. అధికారిక లింకులు కాకుండా వింత అక్షరాలతో ఉండే లింకులను అసలు క్లిక్




చేయవద్దని కోరారు. ఆశపడి ఆ లింక్ ఓపెన్ చేస్తే మీ ఫోన్‌లోకి ప్రమాదకరమైన 'మాల్వేర్' ప్రవేశించే అవకాశం ఉందని, తద్వారా మీ వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ పిన్, పాస్‌వర్డ్‌లను తస్కరించి క్షణాల్లో మీ బ్యాంక్ ఖాతాను ఖాళీ చేసే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

# ఎన్టీఆర్ చివరి కోరిక అదే..

## ఏపీకి మళ్లీ మంచి రోజులు వస్తాయ్.. లక్ష్మీపార్వతి షాకింగ్ కామెంట్స్




నందమూరి తారక రామారావు వర్థంతి సందర్భంగా ఆయన రెండో భార్య లక్ష్మీ పార్వతి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నేళ్లు గడిచినా మహనీయులు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతారని చెప్పడానికి ఎన్టీఆర్ సాక్ష్యం అన్నారు. ఊరికే మహానుభావులు కాలేదని వాళ్ళు చేసిన మంచి పనుల వల్లనే మహానుభావులు అయ్యారని అన్నారు. ఎన్టీఆర్ కు మరణంల లేదని చెప్పారు. నమ్ముకున్న ఆశయం కోసం, తనను నమ్ముకున్న స్త్రీ కోసం పదవిని కూడా వదిలేయడానికి సిద్ధపడ్డారని అన్నారు. వెన్నుపోటు రాజకీయాలకు ఆయన తలవంచకుండా తన ఆశయాన్నికొనసాగిస్తానని చెప్పేవారన్నారు.




# మున్సిపల్ టికెట్లపై గులాబీ గందరగోళం

- ⇨మున్సిపల్ టికెట్ల అధికారాన్ని ఓడిన ఎమ్మెల్యేలకే అప్పగించిన బీఆర్ఎస్
- ⇨సీనియర్ నేతల అసంతృప్తి.. పార్టీ పెద్దలకు ఫిర్యాదులు
- ⇨ఎమ్మెల్యేలపై వ్యతిరేకతే ఓటమికి కారణమన్న గత అంగీకారాలు
- ⇨ఏకపక్ష నిర్ణయాలపై కేడర్ ప్రశ్నలు.. కమిటీ విధానం కోరిక
- ⇨గ్రూపు రాజకీయాలతో మున్సిపల్ పోరుకు తలనొప్పులు
- ⇨భూపాలపల్లి, మహబూబాబాద్‌లో నేతల మధ్య ఆధిపత్య పోరు
- ⇨షాద్‌నగర్, కాగజ్‌నగర్‌ల్లో టికెట్ల కోసం వర్గాల యుద్ధం
- ⇨పార్టీ మార్పులు, నాయకత్వ లోపంతో కొన్ని చోట్ల బీఆర్ఎస్ గందరగోళం


మిగతా 2 లో



మున్సిపల్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ కీలక నిర్ణయం తీసుకున్నది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీ ఎమ్మెల్యేలు అభ్యర్థులు, నియోజకవర్గ ఇన్ చార్జీలకే మున్సిపల్ ఎన్నికల టికెట్లు కేటాయించే అధికారం ఇవ్వాలని నిర్ణయించింది. దీనిపై సొంత పార్టీలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు సీనియర్ నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ అభ్యంతరాన్ని పార్టీ పెద్దలకు సైతం తెలియజేశారు. అయితే మీకు కావాల్సిన వారు, కచ్చితంగా గెలుస్తామని ధీమా ఉన్నవారికి టికెట్ నిరాకరిస్తే తాము చూసుకుంటామని అభయమిచ్చినట్లు తెలిసింది. గత ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతతోనే ఓడిపోయామని బీఆర్ఎస్ ముఖ్యులు అనేక సభలు, సమావేశాల్లో బహిరంగంగానే చెప్పారు.

# ముఖ్యమంత్రి పదవిపై రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు




జడ్చర్ల మండలం చిట్టెబోయినపల్లిలో మహబూబ్‌నగర్ ట్రిపుల్ఐటీ క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. బూర్గుల రామకృష్ణారావు తరవాత దాదాపు 75 ఏళ్లకు మహబూబ్ నగర్ జిల్లాకు ముఖ్యమంత్రి అవకాశం వచ్చింది.

# నా భార్య అలాంటిది అందుకే చంపేశా..




యూపీలోని కాన్పూర్ లో దారుణం జరిగింది. అక్రమ సంబంధం పెట్టుకుందనే అనుమానంతో ఓ భర్త భార్యను హత్య చేశాడు. అనంతరం పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు. వివరాల్లోకి వెళితే.. ఫతేపూర్ జిల్లాలోని మోహన్ పూర్ గ్రామానికి చెందిన సచిన్ శ్వేత ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. పెద్దలను ఎదిరించి వివాహం చేసుకున్న ఈ జంట కాన్పూర్ లోని ఓ అద్దె ఇంట్లో నివసిస్తోంది. సచిన్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తుండగా శ్వేత ఇంట్లోనే ఉంటుంది.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సోమవారం 19-01-2026

# సంక్రాంతి వేళ ఆర్టీసీకి కాసుల పంట.. ఐదు రోజుల్లోనే కోట్ల ఆదాయం!

సంక్రాంతి పండుగ సీజన్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కు భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. ఈ ఏడాది డబుల్ వీకెండ్ రావడంతో నగరాన్ని వదిలేసిన ఉద్యోగస్తులు పెద్ద సంఖ్యలో సొంత ఊళ్లకు పయనమయ్యారు. దీంతో పండుగ సెలవుల నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ తీసుకున్న ముందస్తు చర్యలు ఫలించాయి. ఈ నెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు కేవలం ఐదు రోజుల్లోనే టికెట్ చార్జీల ద్వారా సంస్థకు ఏకంగా రూ. 67.40 కోట్ల ఆదాయం సమకూర్చినట్లు అధికారులు వెల్లడించారు. అంటే సగటున రోజుకు రూ. 13.48 కోట్ల మేర ఆదాయం రావడం విశేషం.

సాధారణ రోజుల్లో పోలిస్తే ఈ స్థాయిలో ఆదాయం పెరగడానికి ప్రధాన కారణం ఆర్టీసీ నడిపిన ప్రత్యేక సర్వీసులు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా సంస్థ మొత్తం 6,431 ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తెచ్చింది. ఈ స్పెషల్ బస్సుల ద్వారానే రోజుకు అదనంగా రూ. 2.70 కోట్ల చొప్పున ఆదాయం లభించింది. పెరిగిన టికెట్ ధరలతో పాటు, ప్రైవేటు వాహనాల కంటే ఆర్టీసీ బస్సులకే ప్రయాణికులు మొగ్గు చూపడం సంస్థకు కలిసొచ్చింది.

పండుగ ముగిసి తిరిగి పట్నం బాట పడుతున్న ప్రయాణికుల కోసం ఆర్టీసీ మరిన్ని జాగ్రత్తలు తీసుకుంది. ఇవాళ, రేపు కూడా భారీ సంఖ్యలో స్పెషల్ బస్సులను నడుపుతున్నట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్‌కు తిరిగి వచ్చే వారి కోసం ప్రధాన బస్టాండ్లు, జంక్షన్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సంక్రాంతి రద్దీ వల్ల కలిగిన ఈ భారీ ఆదాయం, ఆర్థిక నష్టాల్లో ఉన్న సంస్థకు కొంత ఊరటనిస్తుందని రవాణా శాఖ వర్గాలు భావిస్తున్నాయి.

# మున్సిపల్ టికెట్లపై గులాబీ గందరగోళం

మొదటి పేజీ తరువాయి

కొందరిని మార్చితే మళ్లీ అధికారంలోకి వచ్చేవాళ్లమన్న అభిప్రాయం వ్యక్తమైంది. అయినా కూడా మున్సిపల్ టికెట్ల బాధ్యతలను మళ్లీ వారికే అప్పగిస్తే ఎలాగని కేడర్ ప్రశ్నిస్తున్నది. ఎమ్మెల్యేలు ఉన్న చోట వారికే బాధ్యతలు ఇచ్చి మిగతా నియోజకర్గాల్లో ముగ్గురు నలుగురితో కమిటీ వేసి అభ్యర్థులను ఎంపిక చేయాలని కోరుతున్నారు. ఇవేవీ కాకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తే పార్టీకే నష్టం కలుగుతుందని హెచ్చరిస్తున్నారు.

గ్రూపు తగాదాలతో తలనొప్పి: రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నేతలు రెండు మూడు వర్గాలుగా ఉన్నారు. మహబూబాబాద్, భూపాలపల్లి, షాద్?నగర్, కాగజ్?నగర్, ఆలేరు, నాగార్జునసాగర్, మునుగోడు తదితర నియోజకవర్గాల్లో నేతల మధ్య గ్రూపుల ఉండటంతో కొత్త సమస్యలు వచ్చి పడుతున్నాయి. భూపాలపల్లిలో గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి మధ్య నాయకత్వ పోరు నడుస్తున్నది. తాము చెప్పిన వారికే టికెట్లు ఇవ్వాలని మధుసూదనాచారి పట్టుబడుతున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతున్నది. వారిద్దరినీ కేటీఆర్ కూర్చోబెట్టి మాట్లాడినా సమస్య పరిష్కారం కాలేదని తెలిసింది. ఆ తర్వాత వరంగల్ ఈస్ట్, మహబూబాబాద్ నియోజకవర్గాల్లో ఇదే సమస్య ఉండేది.

బీఆర్ఎస్ అధికారం పోగానే వరంగల్‌ఈస్ట్ నుంచి పలువురు కాంగ్రెస్ లోకి వెళ్లడంతో నాయకత్వ సమస్య సమసింది. కానీ మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో మాత్రం సద్దుమణగలేదని తెలిసింది. ఇక్కడ ఇన్ చార్జీగా మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఉండగా ఇదే నియోజకవర్గం నుంచి మాజీ ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు తో పాటు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఉన్నారు. అలాగే రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ లో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్?మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా పరిస్థితి ఉంది.

సర్పంచ్ ఎన్నికల్లో ఇద్దరు నేతల మధ్య విభేధాలు బహిర్గతమయ్యాయి. వచ్చే ఎన్నికల్లోనూ ఇద్దరు నేతలు కూడా ఇక్కడి నుంచే పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నారు. కాగజ్?నగర్ లో ఓడిపోయిన కోనేరు కోనప్ప, బీఎస్పీ నుంచి పోటీచేసి ప్రస్తుతం పార్టీలో ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గ్రూపుల మధ్య పోటీ నడుస్తున్నది. తాము చెప్పిన వారికే టికెట్లు ఇవ్వాలని పట్టుబడుతున్నట్లు తెలిసింది. ఆలేరులో భిక్షమయ్యగౌడ్, గొంగిడి సునీత మధ్య, మునుగోడులో ప్రభాకర్ రెడ్డి పాల్వాయి రజనీ రెడ్డి, నాగార్జునసాగర్‌లో మాజీ ఎమ్మెల్యే భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి ఆధిపత్యపోరు నడుస్తున్నట్లు తెలుస్తోంది.

పార్టీ మారిన చోట: మరికొన్ని నియోజకవర్గాల్లో సరైన నాయకత్వం లేక కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పలుచోట్ల బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు.. కాంగ్రెస్, బీజేపీలోకి వెళ్లారు. దీంతో అక్కడ గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కాగా, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లోనూ గులాబీ పార్టీ ఆశించిన ఫలితాలను రాబట్టుకోలేకపోయింది. ఖమ్మం జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో ఇంకా పూర్తిస్థాయిలో నాయకత్వంపై ఏకాభిప్రాయం రాలేదు. పక్క నియోజకవర్గాల నుంచి నాయకులను అక్కడ నిలబెట్టడం, లేక తాత్కాలికంగా కొందరు నాయకులను ప్రోత్సహిస్తున్నామని వారు చెబుతున్నారు. ఇలాంటి చోట్ల సరికొత్త సమస్యలు ఉన్నాయని గుర్తుచేస్తున్నారు. కొందరిని సూచాయగా చెప్పిన వారికి ఇంకా పూర్తిస్థాయి పట్టురాకపోవడంతో అక్కడ పార్టీకి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పార్టీ నాయకుల ద్వారా తెలిసింది.

# త్వరలో బీఆర్ఎస్ ముక్కలవబోతోంది: బీజేపీ స్టేట్ చీఫ్

బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ కుటుంబంపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. త్వరలోనే బీఆర్ఎస్ పార్టీ ముక్కలు కాబోతోందని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ ప్రజల విశ్వాసం కోల్పోయిందని అన్నారు. ఇక ఆ పార్టీ కనుమరుగు కావడం ఖాయమని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలతో పాటు మొన్న జరిగిన స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. ఢిల్లీకి వెళ్లడం.. రావడం తప్ప సీఎం రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని రాంచందర్ రావు విమర్శించారు. గ్రామాల అభివృద్ధి కోసం ఢిల్లీకి వెళ్లాల్సిన అవసరం లేదని అన్నారు. కేంద్రం నిధులు వస్తూనే ఉంటాయని.. ఆ నిధులతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. కాగా, కాసేపటి క్రితమే పదే పదే మోడీని కలిసే విషయంపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. అభివృద్ధి కోసమే ప్రతీ మూడు నెలలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వాన్ని కలుస్తామని, సాధ్యమైనంత వరకు అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. మోడీ తనకు వ్యక్తిగత బంధువుకాదని, దేశ ప్రధాని కాబట్టే ప్రాంత అభివృద్ధి కోసం ఆయనను కలుస్తున్నానని తెలిపారు. ప్రాంత ప్రయోజనాల కోసం ఎవరినైనా కలుస్తానని, తనకు వ్యక్తిగత పైరవీలు లేదా స్వార్థ ప్రయోజనాలు లేవని స్పష్టం చేశారు.

# రోహిత్ వేముల చట్టం ఇంకెప్పుడు వస్తుంది.. రాహుల్ గాంధీకి కవిత సూటి ప్రశ్న



కోదాడలో జరిగిన దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ కు కారణమైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు కవిత ఎక్స్ రాహుల్ గాంధీకి ట్వీట్ చేశారు. రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. పోలీసు కస్టడీలో కొడుకును కోల్పోయిన తల్లి రోదనను వినాలని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరవాత దళితులపై దాడులు పెరుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయ్యిందని రోహిత్ వేముల చట్టాన్ని ప్రవేశపెట్టడానికి ఎంత సమయం పడుతుందని ప్రశ్నించారు. దళితుల పట్ల ప్రేమను మాటల ద్వారా కాదని, చర్యల ద్వారా చూపించాలన్నారు. రోహిత్ వేముల చట్టాన్ని వెంటనే ప్రవేశపెట్టాలని, రాజేష్ కుటుంబానికి అండగా నిలిచి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ట్రంప్ నేరస్థుడు: ఇరాన్ సుప్రీం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో ఆందోళనలు, ప్రాణ నష్టానికి ట్రంపే కారణమని ఆరోపించారు. ఇరాన్‌లో నిరసనలకు మద్దతిచ్చిన ట్రంప్ నేరస్థుడు కాక ఇంకేమవుతాడని ప్రశ్నించారు. నిరసనల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్‌పై ఆధిపత్యం చేలాయించడం కోసమే ట్రంప్ ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు. నిరసనల్లో పాల్గొన్న వారంతా అమెరికా కోసం పనిచేస్తున్న వారే. విదేశాల నుంచి వచ్చి ఇక్కడ గందరగోళ వాతావరణం సృష్టిస్తున్నారు. ఇరాన్‌లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోవడానికి కారణమైన ఎవరినీ వదిలిపెట్టం.. అందరికీ అత్యంత కఠినంగా శిక్షిస్తామని ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హెచ్చరించారు. నేను నా దేశాన్ని యుద్ధం వైపు నడిపించడం లేదు. వీలైనంత మేరకు పరిస్థితులను చక్కబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాను అని ప్రకటన చేశారు.

# ఉచితంగా రూ. 5,000 గిఫ్ట్ అని నమ్మారో అంతే సంగతులు..సీపీ సజ్జనార్ ఘాటు హెచ్చరిక

మొదటి పేజీ తరువాయి

PhonePe, Google Pay వంటి సంస్థలు ఎప్పుడూ వాట్సాప్ లింకుల ద్వారా డబ్బులు పంచవని, ఏవైనా ఆఫర్లు ఉంటే నేరుగా వాటి అధికారిక యాప్‌లలోనే ఉంటాయని గుర్తుంచుకోవాలన్నారు.

ఒకవేళ పొరపాటున ఎవరైనా ఇటువంటి సైబర్ మాయగాళ్ల బారిన పడి డబ్బులు పోగొట్టుకుంటే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ప్రభుత్వం కేటాయించిన 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని, అధికారిక వెబ్‌సైట్ http://cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని సజ్జనార్ సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండటమే వాటిని నిరోధించడానికి ఉత్తమ మార్గమని, ఇలాంటి అనుమానాస్పద లింకులను ఇతరులకు ఫార్వార్డ్ చేయకుండా బాధ్యతగా ఉండాలని నగర సీపీ సజ్జనార్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# రాష్ట్రంలో దారుణం.. రూ.22 కోసం హత్య

రాష్ట్రంలో దారుణం చోటు చేసుకుంది. కేవలం రూ.22 కోసం ఓ వ్యక్తి తన మిత్రుడిని హత్య చేశాడు. ఈ ఘటన మెదక్ జిల్లా చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన మహ్మద్ సిరాజ్ అనే వ్యక్తి అదే రాష్ట్రానికి చెందిన మహేశ్ కుమార్ వర్మతో కలిసి అనంతసాగర్ గ్రామంలో నివాసం ఉంటున్నాడు. అయితే సంక్రాంతి పండుగ రోజు అంతా కలిసి మద్యం సేవించగా మహేశ్ తన బాకీ రూ.22 ఇవ్వాలని సిరాజ్ ను కోరాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకోగా మద్యం మత్తులో మహేశ్ విచక్షణ కోల్పోయి సిరాజ్ తలను అక్కడే ఉన్న చెట్టుకు బలంగా కొట్టాడు. ఆపై బండరాయితో తలపై బాదాడు. దీంతో తీవ్రగాయాలైన సిరాజ్ అక్కడికక్కడే మరణించాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకోగా ఈ హత్య తానే చేశానని నిందితుడు మహేశ్ అంగీకరించాడు. కేవలం రూ.22 కోసం హత్య చేయడంతో జిల్లా ఒక్కసారిగా ఉలిక్కిపడంది.

# ఎన్టీఆర్ చివరి కోరిక అదే.. ఏపీకి మళ్లీ మంచి రోజులు వస్తాయ్.. లక్ష్మీపార్వతి షాకింగ్ కామెంట్స్

మొదటి పేజీ తరువాయి

అంతే కాకుండా సింహం ఎప్పుడూ పచ్చగడ్డితినదు.. సింహం ఎప్పుడూ పోరాడి సాధించుకుంటుందని ఎన్టీఆర్ చెప్పేవారన్నారు. తాను కూడా వెన్నుపోటుదారులపై యుద్ధం చేసి పదవిని దక్కించుకుంటానని చెప్పేవారన్నారు. కానీ ఆయన శపతం నెరవేరకముందే కన్నుమూయాల్సి వచ్చిందన్నారు. ఎన్టీఆర్ ఆశయాన్ని నెరవేర్చేవాళ్లు చాలా మంది వస్తున్నారని చెప్పారు. ఎన్టీఆర్ చివరికోరిక సగం తీరిందని, కొన్నిసార్లు కారు మబ్బులు వస్తాయని అన్నారు. మళ్లీ ఆంధ్రప్రదేశ్ కు మంచిరోజులు రావాలని కోరుకుంటున్నామన్నారు. ఎన్టీఆర్ కు భారతరత్నం ఇవ్వడంపై డ్రామా జరుగుతుందన్నారు. మాజీ సీఎం జగన్ ఓ జిల్లాకే ఎన్టీఆర్ పేరు పెట్టారని చంద్రబాబు అన్నిసార్లు సీఎం అయినా పెట్టలేదన్నారు.

# బీర్లు తాగి ప్రాణాలు కోల్పోయిన యువకులు

బీర్లు తాగి ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయిన ఘటన అన్నమయ్య జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం జిల్లాలోని కెవిపల్లి మండలం పరిధిలో ఉన్న బండ వడ్డీపల్లి గ్రామంలో ఈ ఘటన జరిగింది. శనివారం సాయంత్రం ఆరుగురు యువకులు ఒక చోట చేరారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా మద్యం సేవించారు. ఆరుగురు కలిసి 19 బీర్లను తాగగా అందులో మణికుమార్ అనే యువకుడు అకస్మాత్తుగా అస్వస్తతకు గురై అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే అతడిని గర్నిమిట్ట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యులు పీలేరు ఆసుపత్రికి రిఫర్ చేశారు. అయితే ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మణికుమార్ ప్రాణాలు విడిచాడు. దీంతో మృతుడి ఇంట విషాదం నెలకొంది. మరో యువకుడు పుష్పరాజ్ కూడా అస్వస్థతకు గురయ్యాడు. అతడి పరిస్థితి కూడా విషమించడంతో చికిత్స కోసం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పుష్పరాజ్ కూడా మరణించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకొని విచారణ చేపట్టారు. అతిగా మద్యం సేవించడం వల్ల మరణించారా లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో పరిశోధన చేస్తున్నారు. సంఘటనా స్థలాన్నీ కూడా పరిశీలించి వివరాలను సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుల కుటుంబ సభ్యుల రోదనతో ఆసుపత్రి వద్ద విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ట్రంప్ టారిఫ్‌ల బెదిరింపు..

## అమెరికా- యూరప్ వాణిజ్య ఒప్పందానికి బ్రేక్

గ్రీన్‌లాండ్‌ను సొంతం చేసుకోవాలన్న పంతంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు కొత్త చిక్కులు తెచ్చిపెడుతున్నాయి. గ్రీన్‌లాండ్ విషయంలో తమకు సమర్థించని యూరప్ దేశాలపై 10 శాతం సుంకం విధిస్తామని చేసిన ట్రంప్ చేసిన హెచ్చరికల నేపథ్యంలో యూరోపియన్ యూనియన్ కీలక నిర్ణయం తీసుకుంది. గత ఏడాది జూలైలో ప్రకటించిన యూఎస్ ఈయూ వాణిజ్య ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని యూరోపియన్ పీపుల్స్ పార్టీ ఉపాధ్యక్షుడు సిగ్‌ఫ్రిడ్ మురెసాన్ ట్విట్టర్ (ఎక్స్) ద్వారా వెల్లడించారు.

"గత ఏడాది జూలైలో కుదిరిన యూఎస్-ఈయూ వాణిజ్య ఒప్పందాన్ని త్వరలోనే రాటిఫై చేయాల్సి ఉంది. ఈ ఒప్పందం ద్వారా అమెరికా నుంచి ఈయూకు వచ్చే దిగుమతులపై సుంకాలను సున్నాకు తగ్గించే అవకాశం ఉండేది. కానీ తాజా పరిణామాల నేపథ్యంలో ఈ ప్రక్రియను కొంతకాలం వాయిదా వేయాల్సి వస్తుంది" అని సిగ్‌ఫ్రిడ్ మురెసాన్ తెలిపారు. గత ఏడాది అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం ద్వారా లభించే ఏకైక లాభం స్థిరత్వం మాత్రమేనని పేర్కొన్నారు. కానీ ట్రంప్ తాజా ప్రకటనతో ఆ స్థిరత్వం దెబ్బతిన్నదని అన్నారు. అందుకే ఈ వాణిజ్య ఒప్పంద రాటిఫికేషన్‌ను వాయిదా వేయడం సమంజసమని స్పష్టం చేశారు. అంతకుముందు గ్రీన్‌లాండ్‌పై అమెరికా నియంత్రణకు వ్యతిరేకిస్తున్న 8 దేశాలపై భారీగా సుంకాలు విధించనున్నట్లు డోనాల్డ్ ట్రంప్ ట్రూత్ సోషల్ ద్వారా ప్రకటించారు. డెన్మార్క్, బ్రిటన్, ఫ్రాన్స్, నార్వే, స్వీడన్, జర్మనీ, నెదర్లాండ్స్, ఫిన్లాండ్ దేశాల ఉత్పత్తులపై 10 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఇవి అమలులోకి వస్తాయని వెల్లడించారు. గ్రీన్‌లాండ్ కొనుగోలు వ్యవహారంలో సహకరించకపోయినా.. జూన్ 1వ తేదీ నాటికి కొనుగోలు ఒప్పందం పూర్తి కాకపోయినా ఈ 8 దేశాలపై టారిఫ్‌ను 25 శాతానికి పెంచుతామని ట్రంప్ హెచ్చరించారు. అమెరికా, యూరోపియన్ యూనియన్ (27 సభ్య దేశాలు) మధ్య గత ఏడాది జూలై భారీ వాణిజ్య ఒప్పందం కుదరింది. ఈ ఒప్పందం ద్వారా యూఎస్, ఈయూ మధ్య ఉన్న పలు టారిఫ్‌లు, వాణిజ్య వివాదాలకు పరిష్కారం లభిస్తుందని అంతా భావించారు. కానీ గ్రీన్‌లాండ్‌ను సొంతం చేసుకోవాలన్న పంతంతో ట్రంప్ విధించిన టారిఫ్‌ల నేపథ్యంలో యూఎస్ ఈయూ వాణిజ్య ఒప్పందంలో అనిశ్చిత్తి నెలకొంది.

# అగ్రరాజ్యాన్ని వణికిస్తున్న హిమ ప్రళయం.. పలు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ!



అగ్రరాజ్యం అమెరికాలో భారీగా కురుస్తున్న మంచు తుఫాను తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా మిడ్ వెస్ట్, ఈశాన్య రాష్ట్రాలు, తూర్పు తీర ప్రాంతాల్లో హిమపాతం బీభత్సం సృష్టిస్తోంది. ఈ తుపాను ధాటికి జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమైంది. రహదారులపై అడుగుల మేర మంచు పేరుకుపోవడంతో రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. ప్రతికూల వాతావరణం కారణంగా వేల సంఖ్యలో విమాన సర్వీసులు రద్దు కాగా, మరికొన్ని గంటల పాటు ఆలస్యంగా నడుస్తున్నాయి. దీంతో విమానాశ్రయాల్లో వేలాది మంది ప్రయాణికులు చిక్కుకుపోయారు. న్యూయార్క్, న్యూజెర్సీ వంటి పలు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఇప్పటికే 'స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీ' (అత్యవసర పరిస్థితి) ప్రకటించాయి. అమంచుతో పాటు గంటకు 40 నుంచి 50 మైళ్ల వేగంతో వీస్తున్న చలిగాలులు పరిస్థితులను మరింత తీవ్రం చేస్తున్నాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు గడ్డకట్టే చలితో ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సూచించారు. మంచును తొలగించేందుకు సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తున్నప్పటికీ, నిరంతర హిమపాతం వల్ల ఆటంకాలు ఎదురవుతున్నాయి. అనేక చోట్ల విద్యుత్ లైన్లు దెబ్బతిని వేలాది ఇళ్లు చీకటిలో మగ్గుతున్నాయి. వాతావరణ శాఖ అంచనా ప్రకారం, రానున్న మరికొన్ని రోజులు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉంది.


# మున్నేరు-పాలేరు లింక్‌కు 162.57 కోట్లు : ఉత్తమ్

ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో 1.38 లక్షల ఎకరాలకు సాగునీటిని స్థిరీకరించేందుకు ప్రభుత్వం మున్నేరు-పాలేరు లింక్ పథకాన్ని చేపట్టిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. దీనికి రూ.162.57 కోట్లు కేటాయించిందని శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. 50 టీఎంసీలను వినియోగించుకునే లక్ష్యంతో గ్రావిటీ లింక్ స్కీమ్‌ను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా పాలేరు రిజర్వాయర్ ఎగువభాగంలో 40 వేల ఎకరాల ఎన్ఎస్పీ ఆయకట్టుకు భరోసా లభిస్తుందని, శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ స్టేజ్-2 ఆయకట్టు, భక్తరామదాసు ఎత్తిపోతల పథకం డీబీఎం 60 కింద 76,308 ఎకరాల ఆయకట్టు, మోతే ఎత్తిపోతల పథకం కింద 46,712 ఎకరాల ఆయకట్టుకు ఆదనపు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ప్రాజెక్టు పూర్తయితే ఏటా ప్రభుత్వానికి రూ.120 కోట్ల విద్యుత్ ఖర్చులు ఆదా అయ్యే ఆసారమున్నదని తెలిపారు.

# మంత్రులపై వరుస కథనాలు.. మీడియాపై సీఎం రేవంత్ సీరియస్

మంత్రులపై మీడియాలో వస్తున్న వరుస కథనాలు కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. ఇటీవల మంత్రి కోమటిరెడ్డి, ఐఏఎస్ అధికారినిపై ఓ పత్రికలో కథనం రావడం రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేపింది. ఇది మరువకముందే బొగ్గు గనుల వ్యవహారంలో ఉప ముఖ్యమంత్రి డిప్యూటీ సీఎంపై మరో కథనం వెలువడింది. దీంతో ఇవాళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులతో సమావేశంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మీడియాపై ఫైర్ అయ్యారు. 'మీకు మీకు పంచాయితీలు ఉంటే మీరే తేల్చుకోవాలి. కానీ మా మంత్రులపై తప్పుడు ప్రచారం చేసి బద్నామ్ చేయకండి. ఆధారాలు లేకుండా.. తప్పుడు కథనాలు రాస్తే ఇకనుంచి ఎంతటివారైనా ఉపేక్షించం' అని హెచ్చరించారు. కాగా, ఇప్పటికే ఈ కథనాలపై సదరు మంత్రులు కూడా స్పందించి తప్పుడు వార్తలు అని కొట్టిపారేశారు. తాజాగా బొగ్గు గనుల వ్యవహారంలో తనపై తప్పుడు రాతలు రాశారని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ పత్రిక రాసింది పిట్టకథ, కట్టుకథలు అని ఆరోపించారు. ఆ పత్రికవి అభూత కల్పనలు అన్నారు. ఈ వార్త విషయంలో తాను, ఆ పత్రిక ఎండీ తేల్చుకుంటామని సీరియస్ కామెంట్స్ చేశారు. దీంతో ఇప్పుడిది రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది.

# నా భార్య అలాంటిది అందుకే చంపేశా.. హత్య చేసి నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన భర్త



యూపీలోని కాన్పూర్ లో దారుణం జరిగింది. అక్రమ సంబంధం పెట్టుకుందనే అనుమానంతో ఓ భర్త భార్యను హత్య చేశాడు. అనంతరం పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు. వివరాల్లోకి వెళితే.. ఫతేపూర్ జిల్లాలోని మోహన్ పూర్ గ్రామానికి చెందిన సచిన్ శ్వేత ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. పెద్దలను ఎదిరించి వివాహం చేసుకున్న ఈ జంట కాన్పూర్ లోని ఓ అద్దె ఇంట్లో నివసిస్తోంది. సచిన్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తుండగా శ్వేత ఇంట్లోనే ఉంటుంది. అయితే వేరేవాళ్లతో అక్రమసంబంధం పెట్టుకుంది అనే అనుమానం రావడంతో సచిన్ ఆమెను హత్య చేశాడు. అనంతరం దుప్పటిలో డెడ్ బాడీని చుట్టి నాలుగు గంటల పాటు నగరంలోనే తిరిగాడు. చివరికి పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు.

తన భార్య ఇంటికి దగ్గరగా నివసిస్తున్న విద్యార్థులతో అక్రమ సంబంధం పెట్టుకుందని నిందితుడు పోలీసుల ఎదుట చెప్పుకొచ్చాడు. ఆమె ఖాతాలోకి డబ్బులు వస్తున్నాయని అవి ఎక్కడ నుండి వచ్చాయని అడిగితే మా అమ్మమ్మ పంపిందని అబద్దాలు చెబుతుందన్నాడు. అంతే కాకుండా ఓ రోజు తాను ఇంటికి రావడంలేదని చెప్పగా ఆమె మరో వ్యక్తిని ఇంటికి పిలిచిందని ఇద్దరూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయారని చెప్పాడు. ఈ విషయంలో భార్యతో గొడవ జరగ్గా చుట్టుపక్కల వాళ్లు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నాడు. పోలీసులు వచ్చి కౌన్సిలింగ్ ఇచ్చిన అనంతరం కూడా తన భార్య వేరే వ్యక్తితో ఉంటానని బెదిరింపులకు పాల్పడిందన్నాడు. ఆ కోపంలో ఆమెను హత్య చేశానని మొదట పారిపోవాలని అనుకున్నా భయంతో పోలీస్ స్టేషన్ కు వచ్చానన్నాడు.

# ముఖ్యమంత్రి పదవిపై రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లాకు విద్యా, ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకుంటున్నాం. ఏ సమస్యకు అయినా విద్యే పరిష్కారం చూపుతుంది. దీనిని నేను బలంగా నమ్ముతాను. ప్రతీ విద్యార్థి భాషను మెరుగు పరుచుకోవాలి. తాజా పరిస్థితులపై అవగాహన పెంచుకోవాలి. జీవితంలో పైకి రావాలంటే పట్టుదలతో కష్టపడి పనిచేయాలి. అచ్చంపేట నియోజకవర్గంలోని ఓ మారుమూల పల్లె నుంచి వచ్చాను. రాజకీయాల్లోకి వచ్చిన 17 ఏళ్లకే ముఖ్యమంత్రి అయ్యాను. మంత్రి కాకపోయినా అందరి సహకారంతో సీఎం అయ్యాను. ప్రజలకు మేలు చేయాలన్న ఆలోచనతోనే రాష్ట్రాని ముందుకు తీసుకువెళ్తున్నాం.

చదువు వల్లనే అవకాశాలు

గతంలో భూమి లేని నిరుపేదలకు, ఆదివాసి, గిరిజన దళితులకు భూములు పంచారు. ఇప్పుడు పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి కూడా భూమి లేదు. విద్యా ఒక్కటే మార్గం. విద్యలో రాణినించాలి. అందుకే ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం. చదువు వల్లనే అవకాశాలు వస్తాయి. భవిష్యత్ కూడా చదువు మీద ఆధారపడి ఉంటుంది. మహబూబ్ నగర్ జిల్లాకు అన్ని విద్యా సంస్థలు తీసుకు వస్తున్నాం. నిబద్ధత లేని చదువు జీవితానికి ఉపయోగం ఉండదు. చదువే సమాజంలో గౌరవం తీసుకువస్తుంది. సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యేవారికి కూడా కూడా ఆర్థిక సహాయం చేస్తున్నాం. ఈ ఏడాదే ఐఐఐటీ భవనం పూర్తి చేస్తాం. తల్లి తండ్రులను అందరూ గౌరవించుకోవాలి' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# ఘనంగా శాఖాహార ర్యాలీ

**• ప్రాణి కోటిపై కరుణే పరమధర్మం**





ఇది కద నిజం,హైదరాబాద్: నగరంలోని మెహిదీపట్నం, దత్తాత్రేయ కాలనీ, మురాద్ నగర్ మరియు ఆసిఫ్ నగర్ ప్రాంతాల్లో పిరామిడ్ స్పిరిచువల్ సొసైటీ ఆధ్వర్యంలో భారీ శాఖాహార ర్యాలీ నిర్వహించారు. సుమారు 150 మందికి పైగా సొసైటీ సభ్యులు, ధ్యాన సాధకులు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొని, శాఖాహారం విశిష్టతను చాటిచెప్పే నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ, మానవ శరీరానికి శాఖాహారమే అత్యంత సహజమైన మరియు సరైన ఆహారమని స్పష్టం చేశారు. కేవలం శారీరక ఆరోగ్యమే కాకుండా, మానసిక సమతుల్యతకు మరియు బుద్ధి వికాసానికి శాఖాహారం ఎంతో దోహదపడుతుందని వారు వివరించారు. మూగజీవుల పట్ల కరుణ, దయ, ప్రేమ కలిగి ఉండటం ప్రతి మనిషి బాధ్యతని, శాఖాహారాన్ని స్వీకరించడం ద్వారా మనం సకల ప్రాణుల పట్ల పరమ ధర్మాన్ని పాటించినట్లు అవుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఆహార నియమాలతో పాటు, ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ శ్వాసపై ధ్యాసం ఉంచి ధ్యానం చేయాలని ప్రతినిధులు సూచించారు. ధ్యానం చేయడం వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరగడమే కాకుండా.. సంకల్పశక్తి మరియు ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతాయని వివరించారు. ఆరోగ్యకరమైన జీవన విధానంపై ప్రజల్లో చైతన్యం నింపడమే లక్ష్యంగా సాగిన ఈ కార్యక్రమం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది.

# సమస్య తెలిసిన వెంటనే స్పందన

**• ఉడిత్యాల గ్రామంలో నూతన బోరు మోటారు ఏర్పాటు**





ఇది కద నిజం,బాలానగర్: మండలంలోని ఉడిత్యాల గ్రామం 4వ వార్డులో గత కొంతకాలంగా తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న అంతరాయానికి శాశ్వత పరిష్కారం లభించింది. వార్డులోని బోరు మోటారు పదేపదే మరమ్మతులకు గురై పాడైపోతుండటంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఉడిత్యాల గ్రామ సర్పంచ్ సక్కరి సువర్ణ శ్రీధర్ గౌడ్ దృష్టికి వెళ్ళింది. ప్రజల ఇబ్బందులను గమనించిన సర్పంచ్, నీటి కొరత ఏర్పడకూడదనే ఉద్దేశంతో తక్షణమే స్పందించారు. పాత మోటారు స్థానంలో సొంత చొరవతో నూతన బోరు మోటారును మంజూరు చేయించి, వెంటనే ఏర్పాటు చేయించారు. దీనితో 4వ వార్డు ప్రజల తాగునీటి కష్టాలు తీరడంతో వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉడిత్యాల గ్రామ ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజా సమస్యల పట్ల సత్వరమే స్పందించిన సర్పంచ్ సువర్ణ శ్రీధర్ గౌడ్ ని ఈ సందర్భంగా గ్రామస్థులు అభినందించారు.

# పద్మారావు గౌడ్‌కు 'దివ్యాంగుల సంకల్ప సభ' ఆహ్వానం



ఇది కద నిజం,సికింద్రాబాద్: సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్‌ను ఆదివారం దివ్యాంగుల సంకల్ప సభ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రస్తుత పరిస్థితులు మరియు దివ్యాంగుల సంక్షేమంపై చర్చించారు. ఈ నెల 21వ తేదీన నిర్వహించ తలపెట్టిన 'దివ్యాంగుల సంకల్ప సభ'కు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ప్రతినిధుల బృందం పద్మారావు గౌడ్‌ను కోరింది. ఈ మేరకు ఆయనకు అధికారికంగా ఆహ్వాన పత్రికను అందజేశారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం మరియు వారి హక్కుల సాధన కోసం ఈ సభను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు వివరించారు. ఈ ఆహ్వానం అందించిన వారిలో ప్రతినిధులు క్రాంతి, వంశీ, డేనియల్, సునీల్ ముదిరాజ్, పద్మ తదితరులు పాల్గొన్నారు. తమ ఆహ్వానానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఈ నెల 21 న జరిగే నిరుద్యోగ కవాతు ర్యాలీ కి సంబంధించి పోస్టర్ ఆవిష్కరించిన తెలంగాణ నిరుద్యోగ జేఏసి



ఇది కద నిజం:కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా నిరుద్యోగులకు ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదు. ఒక్క జనరల్ నోటిఫికేషన్ ఇవ్వకుండా గత ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేశారు. వెంటనే ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను భర్తీచేయాలని.నిరుద్యోగులకు నష్టం చేస్తున్న జి.ఓ 46.29,108లను తొలగించాలని. మున్సిపల్ ఎన్నికలకు ముందే ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని.నిరుద్యోగులు నిర్వహించే నిరుద్యోగ కవాతుకు రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు అందరూ కదలి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అస్మా, కొడంగల్ రవి. వెంకటేశ్లక్ష్మణ్. రెడపకరవి. ఉపేందర్.. లక్ష్మణ్. కాశీనాథ్, జనార్ధన్. పవన్. కుమార్. సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్ డివిజన్‌లో ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం

**• శిబిరాన్ని ప్రారంభించిన బిజెపి నాయకులు కొమరయ్య, సుల్గే వెంకటేష్**
**• కంటి, దంత, బిపి, షుగర్ మరియు ఎముకల వ్యాధులకు ఉచిత వైద్య పరీక్షలు**



ఇది కద నిజం,అత్తాపూర్: అత్తాపూర్ డివిజన్‌లో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ ప్రజల విశేష స్పందన మధ్య విజయవంతంగా ప్రారంభమైంది. బిజెపి జిల్లా కార్యదర్శి మోంద్ర కొమరయ్య, బిజెపి అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు సుల్గే వెంకటేష్ సమక్షంలో ఈ శిబిరాన్ని ఘనంగా ప్రారంభించారు. డెక్కన్ విజన్ ఐ కేర్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ సుఫియాన్ నేతృత్వంలో ఈ ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో భాగంగా ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందించారు. పూర్తి కంటి పరీక్షలు, వినికిడి సామర్థ్య అంచనాలు, రక్తపోటు (బీపీ), డయాబెటిక్ పరీక్షలు, దంత వైద్యం, ఆర్థోపెడిక్ సంప్రదింపులతో పాటు ఇతర సాధారణ ఆరోగ్య సేవలను నిపుణులైన వైద్యులు అందించారు. సమాజంలో నివారణ ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించడం మరియు వ్యాధులను ముందస్తుగా గుర్తించడమే లక్ష్యంగా ఈ చొరవ తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమానికి న్యూ హోప్ స్పీచ్ అండ్ హియరింగ్ క్లినిక్, మాక్సీ విజన్ ఐ హాస్పిటల్, క్లోవ్ డెంటల్, మెడికవర్ హాస్పిటల్స్ మరియు జర్మన్‌టెన్ హాస్పిటల్స్ వంటి ప్రఖ్యాత ఆరోగ్య సంస్థలు తమ సహకారాన్ని అందించాయి. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కొమరయ్య మాట్లాడుతూ సమాజ సేవలో భాగస్వాములైన ఆసుపత్రులకు, వైద్యులకు మరియు వాలంటీర్లకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడంలో కృషి చేసిన ఆర్థోపెడిక్ డాక్టర్ శివారెడ్డి, ఆడియాలజిస్ట్ సందీప్ చారిలతో పాటు సహాయక సభ్యులు లకన్, ఉమాజీ బంటీ రాజు, శశికాంత్ శర్మ, వెంకట్ రెడ్డి, విజయ్ రావుత్ తదితరులను నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. పేద ప్రజలకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో మేలు చేకూరుస్తాయని వారు పేర్కొన్నారు.

# బిల్లుపాడు లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించిన టీ.డీ.పి నాయకులు,



ఖమ్మం/తల్లాడ, 18 జనవరి (ఇది కద నిజం): తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో జె.కె నగరం సెంటర్ లో గల టీ.డీ.పీ దిమ్మె వద్ద, ఆదివారం ఎన్టీఆర్ 30 వర్ధంతి సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి, టి.డి.పి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. జక్కంపూడి చంద్రశేఖర్, ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టీ.డీ.పీ గ్రామ శాఖ అధ్యక్షుడు నారపోగు ప్రసాద్, జక్కంపూడి చంద్రశేఖర్ మాట్లాడుతూ, తెలుగు జాతి ఆత్మ గౌరవ పతాకం, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు మహా నాయకుడు ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించడం జరిగింది. తారక రాముడు పోషించిన పౌరాణిక పాత్రల ఫోటోలను ఇళ్లల్లో పెట్టుకొని, ప్రజలు దేవుడిగా పూజిస్తుండటం ఎన్టీఆర్ కి మాత్రమే దక్కిన అరుదైన వరం. మీరు భౌతికంగా దూరమై ఇన్నేళ్లయినా తెలుగు వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి, అన్న ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమం లో వేముల గోవిందు, జక్కంపూడి రమేష్, నాగేశ్వరావు పులపాల కృష్ణయ్య, రామకృష్ణ, కోటయ్య, కృష్ణయ్య, కృష్ణ, రాజేష్, మహేష్, మస్తాన్, సుబ్బారావు, టీ.డీ.పీ మండల నాయకులు. రామయ్య, వెంకటేశ్వర రావు, కంత్రి, మహేష్, ప్రసాద్, నాయకులు నాగయ్య, రాము, నరసింహారావు, నాగేశ్వరావు, లక్ష్మయ్య, శేషయ్య, టీ.డీ.పి కార్యకర్తలు ఎన్టీఆర్ , జక్కంపూడి అభిమానులు ఎన్టీఆర్ అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 'సంక్షేమ చరిత్ర'ను మార్చిన మహనీయుడు ఎన్టీఆర్

**- కుక్కునూరు మండల టీడీపీ అధ్యక్షుడు ముళిశెట్టి నాగు**



ఇది కద నిజం, కుక్కునూరు: అనితరసాధ్యమైన పథకాలతో దేశంలోనే సంక్షేమ చరిత్ర గతిని మార్చిన మహనీయుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) అని ఆ పార్టీ కుక్కునూరు మండల అధ్యక్షుడు ముళిశెట్టి నాగేశ్వర్రావు (నాగు) అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ముందుగా 100కు పైగా బైక్‌లతో ర్యాలీని నిర్వహించి, ఆ తర్వాత రామాలయం వద్ద తెలుగుదేశం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ముళిశెట్టి నాగేశ్వర్రావు మాట్లాడుతూ.. సమాజంలోని పేద వర్గాల సంక్షేమానికి ఎన్టీఆర్ పెద్దపీట వేశారని పేర్కొన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలతో పేదల ఆకలి తీర్చిన ఆయన దార్శనికత చిరస్మరణీయమని ఆయన కొనియాడారు. మహిళల అభ్యున్నతి, గ్రామీణాభివృద్ధి కోసం ఎన్టీఆర్ అమలు చేసిన విధానాలు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడ్డాయని నాగు గుర్తు చేశారు. ప్రతి కార్యకర్త ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ముందడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

అనంతరం జనసేన అధ్యక్షుడు ముళిశెట్టి యుగంధర్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ హయాంలోనే కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం సాధ్యమయ్యాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ధార్మిక సెల్ జిల్లా కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మణచార్యులు, బీజేపీ మండల అధ్యక్షుడు కేవీఎన్ దొర మాట్లాడుతూ.. రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌దే అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షులు మధుర వెంకటరమణ, కుక్కునూరు ఉపసర్పంచ్ పిచ్చుక రాజు, టీడీపీ సీనియర్ నాయకులు పులి శ్రీనివాసరావు, కరేటి అప్పారావు, చుంచు సత్యనారాయణ, గొల్లమూడి శ్రీను, దండాబత్తుల నర్సింహారావు, బొల్లు కృష్ణ, శకపల్లి చంద్రావు, కంటిపల్లి రాజు, పిచ్చుక హరిబాబు, విలాసాగరపు రాంబాబు, పాదం రాము, గొరిజాల పద్మ, రమాదేవి, జనసేన ఉపాధ్యక్షులు వెంకన్నబాబు, గోపాలకృష్ణ, బీజేపీ నాయకులు మణికంఠ, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ముళిశెట్టి నాగు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

# 4వ పూర్వ విద్యార్థుల సంఘం సమావేశం




ఇది కద నిజం:హైదరాబాద్ ప్రావిన్స్ యొక్క 4వ పూర్వ విద్యార్థుల సంఘం సమావేశం, జనవరి 18, 2026న జరిగింది, ఇది మాంట్‌ఫోర్ట్ విద్య యొక్క వారసత్వం, ఐక్యత మరియు శాశ్వత స్ఫూర్తిని జరుపుకునే ఒక విశిష్ట సమావేశంగా కొనసాగింది. ఈ కార్యక్రమం అన్ని రాష్ట్రాల నుండి పూర్వ విద్యార్థులు, విద్యావేత్తలు, నిర్వాహకులు మరియు నాయకులను సహవాసం మరియు ఉమ్మడి ఉద్దేశ్యంతో ఒకచోట చేర్చింది.

సంస్థ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లే వారికి గౌరవం మరియు కృతజ్ఞతను సూచిస్తూ పాఠశాల క్యాబినెట్ అందించిన గార్డ్ ఆఫ్ ఆనర్‌తో కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి.

ఈ కార్యక్రమానికి ప్రముఖులు హైదరాబాద్ ప్రావిన్స్‌లోని ప్రావిన్షియల్ సుపీరియర్‌లోని రెవరెండ్ బ్రదర్ షైన్ అలెక్స్, మోంట్‌ఫోర్ట్ అసోసియేట్స్ & పార్టనర్‌షిప్ కన్వీనర్ మరియు బాయ్‌స్టౌన్ ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ రెవరెండ్ బ్రదర్ యేసు ప్రభాహరన్, బాయ్స్ టౌన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ షో రెడ్డి, మాంట్‌ఫోర్ట్ ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ సెంటర్ డైరెక్టర్ రెవరెండ్ బ్రదర్ లారెన్స్ డి సౌజా, డాక్టర్ కె. తిరుచిరాపల్లిలోని సెయింట్ జోసెఫ్ కళాశాల పరీక్షల కంట్రోలర్ అలెక్స్, ఎఫియాసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకుడు & జూరా- ఎఫియాసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధ్యక్షుడు శ్రీ క్రిస్టోఫర్, బాయ్స్ టౌన్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు శ్రీ క్రిస్టోఫర్. బాయ్స్ టౌన్ హై స్కూల్ ప్రార్థన గీతం మరియు మనోహరమైన స్వాగత నృత్యంతో జెండా ఎగురవేసే కార్యక్రమం ఈ రోజు గంభీరమైన కానీ వేడుకల స్వరాన్ని నెలకొల్పింది. బాయ్స్ టౌన్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ రెవరెండ్ బ్రదర్ యేసు ప్రభాహరన్ స్వాగత ప్రసంగం విశిష్ట సమావేశానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, మోంట్‌ఫోర్టియన్ విలువలకు సజీవ రాయబారులుగా పూర్వ విద్యార్థుల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. దీని తర్వాత వివిధ సంస్థల అధిపతులందరికీ అభినందనలు. దీూరా పూర్వ విద్యార్థి మరియు ఎఫియాసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకుడు & జూరా అయిన శ్రీ అకుల కృష్ణారావు స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు, వీరి ఆలోచనలు పట్టుదల, ఆవిష్కరణ మరియు విద్య యొక్క పరివర్తన శక్తిని హైలైట్ చేశాయి.

ఈ సమావేశంలో ప్రధాన ఆకర్షణ విజయవాడ, నాగ్‌పూర్ మరియు హైదరాబాద్ నుండి మోంట్‌ఫోర్ట్ సంస్థలు రంగాల వారీగా నిర్వహించిన వీడియో ప్రదర్శనలు, ప్రతి ఒక్కటి మాంట్‌ఫోర్టియన్ మిషన్ పట్ల విశ్వసనీయతను ప్రతిబింబించే వృద్ధి, విజయాలు మరియు చొరవలను ప్రదర్శిస్తాయి. విద్యార్థులు మరియు పూర్వ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమాన్ని సుసంపన్నం చేశాయి, వేడుకకు ఉత్సాహాన్ని మరియు కళాత్మక వ్యక్తీకరణను జోడించాయి.

తిరుచిరాపల్లిలోని సెయింట్ జోసెఫ్ కళాశాల పరీక్షల కంట్రోలర్ డాక్టర్ కె. అలెక్స్ నేతృత్వంలో జరిగిన అంతర్దృష్టితో కూడిన సెషన్ ద్వారా సమావేశం యొక్క మేధో మరియు విద్యా కోణాన్ని మరింత మెరుగుపరిచారు, తరువాత విద్య, నాయకత్వం మరియు పూర్వ విద్యార్థుల నిశ్చితార్థంపై సంభాషణను పెంపొందించే ఆలోచనాత్మక ప్యానెల్ చర్చ జరిగింది. సమావేశం ముగింపులో ప్రావిన్షియల్ సుపీరియర్ రెవరెండ్ బ్రదర్ షైన్ అలెక్స్ సందేశం జరిగింది, ఆయన ప్రసంగం మోంట్‌ఫోర్టియన్ ఆకర్షణ పట్ల ఐక్యత, బాధ్యత మరియు నిబద్ధతను పునరుద్ఘాటించింది. హైదరాబాద్ ప్రావిన్స్ పూర్వ విద్యార్థుల సంఘం జెండాను ప్రతీకాత్మకంగా అప్పగించడం కొనసాగింపు మరియు సామూహిక దృష్టికి శక్తివంతమైన సంజ్ఞగా నిలిచింది. దీూరా అధ్యక్షుడు శ్రీ క్రిస్టోఫర్ ప్రతిపాదించిన ధన్యవాద తీర్మానం, స్మారక సమూహ ఛాయాచిత్రం మరియు జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది, ఇది అధికారిక కార్యకలాపాలను గౌరవప్రదంగా ముగించింది. ఈ సమావేశం పాల్గొనేవారిని స్ఫూర్తితో పునరుద్ధరించి, మోంట్‌ఫోర్ట్ కుటుంబంతో వారి బంధాలను బలోపేతం చేసింది.




# ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రజాసేవకు అంకితం కావాలి

- ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముప్పాల శివయ్య



ఇది కద నిజం, కుక్కునూరు: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా సేవకు అంకితం కావాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు ముప్పాల సాంబశివరావు (శివయ్య) అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కివ్వాకలో మారేడుపాక ఎంపీటీసీ ముప్పాల శ్రీదేవి టీడీపీ జెండాను ఎగురవేశారు. ఆ తర్వాత నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని టీడీపీ సీనియర్ నాయకులు దాడి భూషణం, చిలకాల కృష్ణార్జున రావుతో కలిసి ముప్పాల శివయ్య ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ముప్పాల శివయ్య మాట్లాడుతూ.. ఎన్టీఆర్ భౌతికంగా దూరమైనా ఆయన ఆశయాలు, జ్ఞాపకాలు తెలుగు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచి ఉంటాయని అన్నారు. ఒకవైపు వెండితెరపై అద్వితీయమైన నటనతో కోట్లాది మంది అభిమానాన్ని చూరగొని, మరోవైపు రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేసి తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని శివయ్య కొనియాడారు. ఎన్టీఆర్ పాలనలో ప్రవేశపెట్టిన పథకాలు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు స్ఫూర్తినిచ్చాయని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కరి వెంకటరామారావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు వనమా భాగ్యలక్ష్మి, ఐ టీడీపీ అధ్యక్షులు కుకునూరు మురళీ మోహన్, చీరవల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కూండ సత్యనారాయణ, కివ్వకా గ్రామ కమిటీ అధ్యక్షులు పోకల హరిబాబు, చీరవల్లి ఉపసర్పంచ్ శనగా వెంకటేష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం



కూకట్ పల్లి, 18 జనవరి (ఇది కద నిజం): యుగ పురుషుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా 248- వెంకటేశ్వరనగర్ డివిజన్ లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కార్పొరేటర్ కంటెస్టెంట్ శ్రీరామోజు శివ కుమార్ ఆధ్వర్యంలో దీనబంధు కాలనీ ఎన్.టీ.ఆర్ విగ్రహం వద్ద ఘనంగా వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జోష్ణ హాజరై నివాళులు అర్పించి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాతూరి వెంకట్రావు,జిల్లా నాయకులు ఎన్ఎస్ రాజు. వెంకటయ్య, సిద్దయ్య, ఆంజనేయులు, రాంబాబు,భీం, నరసయ్య, నాగేశ్వరరావు, రవీందర్ రెడ్డి, బుగ్గయ్య శ్రీనివాసరెడ్డి, సరోజమ్మ, అర్జున్, శ్రీధర్, తిమ్మప్ప, శేఖర్ రెడ్డి, వెంకటేష్, నర్సింహా, సిత,శ్రీనివాస్ టిఎస్ఎఫ్ జిల్లా నాయకులు సాయిరామ్, సందీప్, ఉత్తం, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు




ఆల్విన్ కాలనీ, 18 జనవరి (ఇది కద నిజం): ఎన్టీఆర్ 30 వ వర్ధంతిని పురస్కరించుకొని శేర్లింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ . ఆల్విన్ కాలనీ.భాగ్య నగర్ కాలనీలలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్. నార్నే శ్రీనివాసరావు. ఉప్పలపాటి శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ 30 వర్ధంతి వేడుకలలో శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే. పిఏసి చైర్మన్ అరకేపుడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరికెపూడి గాంధీ మాట్లాడుతూ తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచం నలుమూలల చాటిన మహా నాయకుడు ఎన్టీ రామారావు అని కొనియాడుతూ ఆయన భౌతికంగా మన మధ్యన లేనప్పటికీ ప్రతి పేదవాడి గుండెలో బ్రతికే ఉన్నాడన్నారు. ఈ వేడుకల్లో పలు పార్టీలకు చెందిన నాయకులు కాలనీల ప్రజలు ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ జగదాంబ దుర్గాదేవి ఆలయం 19వ వార్షికోత్సవానికి ఆహ్వాన పత్రిక



కుత్బుల్లాపూర్, 18 జనవరి (ఇది కద నిజం): సూరారం 129 డివిజన్ పరిధిలోని శివాలయ నగర్ శ్రీశ్రీశ్రీ జగదంబ దుర్గాదేవి ఆలయ 19వ వార్షికోత్సవ సందర్భంగా ఈనెల 30, 31వ తేదీన జరగబోయే జాతరకు ముఖ్యఅతిథిగా పాల్గొనాలని డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ని కమిటీ సభ్యులు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు గోపాల్ నాయక్ ట్రెజరర్ ప్రసాద్ నాయక్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు సన్మానం



ఇనుగుర్తి, 18 జనవరి (ఇది కద నిజం): మండలంలో నూతన సర్పంచులుగా ఎన్నికైన చిన్యతండా సర్పంచ్ జాటోత్ హరిచంద్ నాయక్, అయ్యగారిపల్లి సర్పంచ్ మలిశెట్టి శోభన్ లను వేర్వేరుగా ఆదివారం సన్మానించారు. చిన్యాతండా గ్రామ సర్పంచ్ హరిచంద్ కు 1994-1995 బ్యాచ్ విద్యార్థులు తన బాల్యమిత్రుని శాలువాతో సన్మానించగా, అయ్యగారిపల్లి సర్పంచ్ మనిశెట్టి శోభన్ ను శ్రీ వివేకానంద సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దబోయిన రవి,పాయిరాల ప్రభాకర్, గంధసిరి సోమయ్య, యాకన్న, పొరుగోటి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## లక్కీడ్రాల పేరుతో మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఎస్పి నరసింహ ఐ.పి.ఎస్




సూర్యాపేట, 18 జనవరి (ఇది కద నిజం): బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై రాష్ట్ర వ్యాప్తంగా కఠిన చర్యలతో ఆ దందాకు దాదాపు బ్రేక్ పడటంతో, ఇప్పుడు కొందరు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు సోషల్ మీడియా వేదికగా లక్కీడ్రా పేరుతో కొత్త మోసాలకు తెరలేపుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎస్పి కోరారు. కార్లు, బైకులు, ఖరీదైన గ్యాడ్జెట్లు ఇస్తామంటూ అమాయక ప్రజలను, ఆకర్షించి నగదు దోచుకుంటున్న ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల సామాజిక మాధ్యమాల్లో లక్కీ డ్రా పేరుతో,జరుగుతున్న మోసాలపై రాష్ట్రంలో కొన్ని ముఖ్య నగరాల్లో, పట్టణాల్లో పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. కొందరు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, సెలబ్రిటీలు తమ ఫాలోయింగ్‌ను ఉపయోగించి డ్రాలో పాల్గొంటే కచ్చితంగా బహుమతి అన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని,అన్నారు. ఇలాంటి డ్రాలకు ఎలాంటి చట్టబద్ధత లేదు. బహుమతులు అందకుండా ప్రజలు మోసపోవడమే జరుగుతోందని స్పష్టం చేశారు. లక్కీ డ్రా పేరుతో డబ్బులు వసూలు చేయడం, ప్రజలకు లాభాల ఆశ చూపించి మోసం చేయడం నేరమని అన్నారు. ఈ తరహా కార్యకలాపాలు ది ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (బ్యానింగ్) యాక్ట్, 1978 కింద నేరంగా పరిగణించబడతాయనిలి పేర్కొన్నారు. చట్టాన్ని అతిక్రమించి లక్కీ డ్రాలు నిర్వహించే వారిపై, వాటిని ప్రమోట్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. ఇలాంటి వాటిని నిర్వహించిన, ప్రోత్సహించిన ఎంతవారిపైనైనా చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

## జంజీరాల లక్ష్మి నరసమ్మ పార్థివ దేహానికి పూల మాలలు



పెద్ద వంగర, 18 జనవరి (ఇది కద నిజం): డాక్టర్. (ఆర్.ఎం.పి) జంజీరాల సత్యనారాయణ తల్లి అనారోగ్యంతో మృతి చెందడంతో వారి స్వగ్రామమైన రాజుల కొత్తపల్లి గ్రామానికి వెళ్లి పరామర్శించి, పూలమాలవేసి నివాళులు అర్పించిన, మాజీ సర్పంచ్. ఉద్యమకారుడు విశ్వనాధుల జ్ఞానేశ్వర చారి అనంతరం వారు కుటుంబానికి ఆధర్య పడవద్దు అని ప్రగడ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ దోనాల రత్నాకర్, మాజీ వార్డు సభ్యులు నీరటి ప్రభాకర్, నాయకులు దేశబోయిన రాజు, ఏదుల శ్రీను, కసరబోయిన అంజయ్య, కసరబోయిన అశోక్, నీరటి యాకన్న, దేశబోయిన నరేష్, నీరటి యాకయ్య, జంపాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.